
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం । 11 । అక్టోబర్ । 2023



సోమశిలలో నీటి నిల్వ

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో మంగళవారానికి 30.098 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 2,983 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు) -	రూ.59,310
22 క్యారెట్లు ఆర్నమెంట్ (గ్రా)	రూ.5,344
3 శాతం జీఎస్టీతో.. -	రూ.5,504
నవర (8 గ్రా) -	రూ.44,032

వాతావరణం

గరిష్టం/కనిష్టం
37.8 /27.8

మంగళవారం గాలిలో తేమ 70 శాతం ఉంది. బుధవారం ఎండతీవ్రత, ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

జిల్లాలో ఎంపీ విజయసాయిరెడ్డి పర్యటన



ఎంపీ విజయసాయిరెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): వైఎస్సార్‌సీపీ జిల్లా సమీక్ష సమావేశాన్ని పార్టీ దక్షిణ కోస్తా జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ వి.విజయసాయిరెడ్డి నిర్వహించనున్నారు. బుధవారం నుంచి మూడు రోజులపాటు ఆయన జిల్లాలో పర్యటిస్తారు. మొదటి రోజు ముత్తుకూరు మండలంలోని తన స్వగ్రామమైన తాళ్లపూడి గ్రామంలో ఎంపీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. గురు, శుక్ర వారాల్లో కనపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జిల్లాలోని 8 నియోజకవర్గాల పరిధిలో ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు, పరిశీలకులు, ముఖ్యనాయకులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలను నిర్వహిస్తారు. ఈ సమీక్ష సమావేశాల్లో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులతోపాటు పార్టీ కార్యకర్తలు పాల్గొననున్నారు.

జిల్లా అధికారులకు సివిల్ అరెస్ట్ వారెంట్

నెల్లూరు(లీగల్): ఒక సివిల్ కేసులో కోర్టు ఆదేశాలను ధిక్కరించిన నెల్లూరు జాయింట్ కలెక్టర్, నెల్లూరు రూరల్ తహసీల్దార్, కలెక్టర్‌కు సివిల్ అరెస్ట్ వారెంట్‌ను జారీ చేస్తూ నెల్లూరు మూడో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి తేజోవతి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పిటిషనర్ వివరాల మేరకు నెల్లూరు తడికల బజార్ ప్రాంతానికి చెందిన బద్దెపూడి జనార్దన్ నవలాకుల గార్డెన్ వద్ద సర్వే నం .363/2లో సుమారు 5.06 ఎకరాల భూమిని 2006లో సాదా మధుసూదన్, మేకల మస్తానయ్యల వద్ద కొనుగోలు చేశారు. ఆ స్థలంలోకి వెళ్లనీయకుండా అయనను స్థానికులు ఇబ్బందులకు గురిచేసేవారు. దీంతో జనార్దన్ 2011లో నెల్లూరు మూడో అదనపు జిల్లా కోర్టులో చెలిక తిరుపతయ్య, దార్ల రత్నం, వినుకొండ అంకయ్య, జాయింట్ కలెక్టర్, నెల్లూరు రూరల్ తహసీల్దార్, కలెక్టర్‌లను పార్టీలను చేస్తూ సివిల్ కేసు దాఖలు చేశారు. ఈ కేసులో జనార్దన్‌కు అనుకూలమైంది. ఈ నేపథ్యంలో కేసుకు సంబంధించిన పొలం ప్రభుత్వానికి చెందిన భూమిగా గుర్తించి ఈ పొలానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ చేయరాదని నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రార్‌కు జాయింట్ కలెక్టర్ సర్క్యులర్ జారీ చేశారు. దీంతో జనార్దన్ 2022లో మూడో అదనపు జిల్లా కోర్టులో పైవారిపై ఎగ్జిక్యూషన్ పిటిషన్ (ఈపీ) దాఖలు చేశారు. సబ్ రిజిస్ట్రార్‌కు జాయింట్ కలెక్టర్ పంపిన సర్క్యులర్ రద్దు చేయాలని కోరారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రార్‌కు పంపిన ఉత్తర్వులు రద్దు చేయాలని జాయింట్ కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ఆదేశాలు అమలు చేయని కారణంగా జిల్లా అధికారులపై సివిల్ అరెస్ట్ వారెంట్ జారీ చేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు ఇచ్చారు.

క్షేత్ర అభివృద్ధికి రూ.52 కోట్లు మంజూరు

- ప్రసాద్ పథకం ద్వారా శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర అభివృద్ధి
- దాతల సహకారంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం
- కొండ దిగువ నుంచి పై వరకు రోప్‌వే, పలు భవన నిర్మాణాలు
- ఉద్యానవనాల ఆధునికీకరణ
- భక్తులకు మెరుగైన వసతులు

వేదగిరికి వైభవం

మహిమాన్వితమైన శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి వెలసిన నరసింహకొండ క్షేత్రానికి మహర్దశ పట్టనుంది. నెల్లూరు రూరల్‌లోని ఈ ప్రముఖ క్షేత్రం ఆధ్యాత్మికతతో విరాజిల్లుతోంది. ఇప్పటికే దాతల సహకారంతో దేవస్థానంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. దీనికితోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టాయి. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ పథకం ద్వారా రూ.52 కోట్లు ఈ క్షేత్ర అభివృద్ధికి మంజూరు చేసింది. ఈ నిధులతో వేదగిరి క్షేత్రంలో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.



కొండపై ఉన్న కోనేర్లు



నరసింహకొండపై వెలసిన శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం



కొండ దిగువన ఉన్న ముఖద్వారం

నెల్లూరు రూరల్: శ్రీలక్ష్మీనరసింహస్వామి కొలువైన వేదగిరి క్షేత్రం నెల్లూరు నగరానికి పశ్చిమం వైపున 16 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ క్షేత్రానికి ప్రత్యేక చరిత్ర ఉంది. పూర్వం వెంకటేశ్వరస్వామి తిరుమలకు వెళుతూ వేదగిరి క్షేత్రంపై మొదటి కాలు మోపినట్లు స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అంతేకాకుండా సప్తర్షులు కొండపై ఉన్న గోవిందరాజస్వామి ఆలయం వద్ద మహావిష్ణువుని ప్రార్థిస్తూ యాగాలు చేశారు. యాగాల అనంతరం జ్యోతిరూపంలో స్వామివారు సప్తర్షులకు దర్శనమిచ్చారని, ఆ జ్యోతి స్వరూపం కొండపై సింహం ఆకారంలో ఉన్న గుహలోకి వెళ్లిందని, అక్కడ అంతర్థానమై నృసింహస్వామి వెలిశారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడి అమ్మవారి సన్నిధికి దిగువ భాగాన భారీ గుహ ఉంది. ఈ గుహ ఇక్కడి నుంచి తిరుమల క్షేత్రం వరకు ఉందని పెద్దలు చెబుతున్నారు. ఇంతటి పురాణ ప్రాశస్త్యం, మహిమాన్వితమైన శ్రీవేదగిరి లక్ష్మీనృసింహస్వామిని జిల్లావాసులే కాక రాష్ట్రంలోని నలుమూలల నుంచి, ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి సైతం భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు.

అభివృద్ధి ఇలా..

నరసింహకొండ దిగువ ప్రాంతమైన దేవరపాళెం నుంచి ఉన్న మెట్ల దారిని పూర్తిస్థాయిలో ఆధునీకరించి విద్యుద్దీపాలతోపాటు పైకప్పును ఏర్పాటు చేయనున్నారు. దేవరపాళెంలోని కోనేరును కూడా ఆధునీకరించనున్నారు. కొండపైనున్న 7 కోనేరుల్లో పూడికతీత పనులు చేపట్టి అభివృద్ధి చేయనున్నారు. ఈ ఏడింటిలో 6 కోనేర్లను భక్తుల కోసం, ఒక కోనేరును స్వామివారి చక్రస్నానానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దనున్నారు. అలాగే గోవిందరాజస్వామి ఆలయం ఆధునికీకరణ, భక్తులు తలనీలాలు సమర్పించేందుకు షెల్టర్లను ఏర్పాటు చేయనున్నారు. ఏడు కోనేర్ల వద్ద నుంచి దేవస్థానానికి వెళ్లే మెట్లమార్గాన్ని సైతం అభివృద్ధి చేయనున్నారు. కొండ దిగువ నుంచి ఆలయం వరకు మార్గమధ్యంలో ఉన్న దశావతారాల విగ్రహాల వద్ద మండపాలను నిర్మించి ఉద్యానవనాలను ఏర్పాటు చేయనున్నారు. ఆలయం పక్కన ఉన్న గిరి ప్రదక్షిణ రోడ్డును విస్తరించి లైటింగ్ ఏర్పాటు చేస్తారు. స్వామివారి పాదాల చుట్టూ ఉద్యానవనాన్ని ఏర్పాటు చేస్తారు. అలాగే టూరిజం అతిథి గృహాల సముదాయాన్ని పూర్తిస్థాయిలో ఆధునికీకరించి భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఆలయ పాలకమండలి చైర్మన్, కార్యనిర్వాహణాధికారి కార్యాలయాల గదుల నిర్మాణం, సమావేశ మందిరం, అన్నదాన కేంద్రం భవనాన్ని నిర్మిస్తారు. ఆలయ గాలిగోపురం తలుపులు, ఇతర ఆధునికీకరణ పనులు చేపట్టనున్నారు. ఆలయం చుట్టూ ప్రాకారం నిర్మాణం, ఆలయం లోపల స్వామివారి కల్యాణం కోసం ప్రత్యేకంగా కల్యాణమండపం, ఆలయం ముందు ప్రస్తుతం ఉన్న కల్యాణమండపాన్ని తొలగించి ఆ స్థానంలో స్వామివారి అనివేటి మండపాన్ని నిర్మించనున్నారు. నరసింహకొండపై ప్రస్తుతం ఉన్న ఉద్యానవనాలు అధ్వాన స్థితిలో ఉన్న క్రమంలో వాటిని అభివృద్ధి చేయనున్నారు. కొండ దిగువ నుంచి కొండ పైకి రోప్‌వే ఏర్పాటుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే వాహనాల పార్కింగ్‌కు స్థలాన్ని కేటాయిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం 4 కాటేజ్‌లను నిర్మించనున్నారు. భక్తులకు మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు ఆధునికీకరణ చేపట్టనున్నారు. ఆలయం లోపల మెట్ల దారిని ఆధునికీకరించి ప్రస్తుతం ఉన్న పైకప్పును తొలగించి కొత్తది ఏర్పాటు చేయనున్నారు.

వెంకయ్యనాయుడు చొరవతో నిధులు

జిల్లా వాసి, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చొరవతో కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ పథకం ద్వారా నిధులు మంజూరు చేసింది. గతంలో పలుమార్లు వెంకయ్యనాయుడు సతీమణి ఉషమ్మను ఈ క్షేత్రానికి ఆహ్వానించి ప్రసాద్ పథకానికి ఈ ఆలయాన్ని ఎంపిక చేసేలా ప్రోత్సహించాలని పలువురు కోరిన నేపథ్యంలో ఆమె వెంకయ్యనాయుడుకు ఈ అంశాన్ని వివరించారని తెలిసింది. ఇటీవల కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఈ ప్రాంతానికి వచ్చి ఆలయాన్ని సందర్శించగా ప్రసాద్ పథకం ద్వారా ఈ క్షేత్ర అభివృద్ధిపై చర్చించారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం కిషన్‌రెడ్డి ఈ ఆలయ అభివృద్ధికి రూ.52 కోట్లు కేటాయిస్తూ ఆమోదం తెలిపారు. దీంతో ఈ క్షేత్రం అభివృద్ధికి నోచుకోనుంది.

మెరుగైన వసతులు కల్పిస్తాం



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నరసింహకొండ అభివృద్ధికి ప్రోత్సాహం అందించడం హర్షణీయం. ఇప్పటికే దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఈ క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం.

– వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ఆలయ పాలకమండలి చైర్మన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు



వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం నిధులు కేటాయించడం శుభపరిణామం. నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి, చొరవ చూపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఇప్పటికే దాతల సహకారంతో పలు అభివృద్ధి పనులు చేస్తున్నాం.

– గిరికృష్ణ, ఆలయ కార్యనిర్వహణాధికారి

మహిమాన్విత క్షేత్రం



వేదగిరి క్షేత్రం ఎంతో మహిమాన్వితమైంది. ఈ క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షణీయం. అభివృద్ధి పనులు పూర్తయితే భక్తులకు అన్ని సౌకర్యాలు సమకూరుతాయి.

– భాస్కరాచార్యులు, ఆలయ ప్రధానార్చకులు

పేదలకు సంపూర్ణ ఆరోగ్య సేవలే లక్ష్యం

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



వృద్ధురాలికి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్ అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం: రాష్ట్రంలోని పేద ప్రజలకు సంపూర్ణంగా ఆరోగ్య సేవలందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సర్వేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని మంత్రి పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా సాహసోపేతమైన నిర్ణయాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, జనవరి నుంచి పింఛన్ రూ.3 వేలు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతే ధ్యేయంగా పాలన సాగిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమేష్, ఇన్‌చార్జి తహసీల్దార్ మధు, వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, మండల అధ్యక్షుడు కొణిదెన మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలపై ప్రత్యేక దృష్టి

- కలెక్టర్ హరినారాయణన్



నెల్లూరు(దర్గామిట్ట): భూసమస్యలపై ప్రజలు అందించే అర్జీలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జేసీ ఆర్.కూర్మనాథ్‌తో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లు, రీసర్వే డీటీలు, సర్వేయర్లు, వీఆర్వోలతో సమావేశమై నోషనల్ ఖాతాలు, మ్యుటేషన్లు, హౌస్ సైట్ పట్టాలు, ఎఫ్ లైన్ అప్లికేషన్లు తదితర రెవెన్యూ అంశాలు, రీసర్వే పురోగతిపై సమీక్షించి పలు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మ్యుటేషన్, రీసర్వే, వెబ్‌ల్యాండ్‌లో పేరు నమోదు తదితర సమస్యలపై ప్రజలు అందించే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. కారణం లేకుండా ఏ ఒక్క దరఖాస్తునూ తిరస్కరించరాదని తెలిపారు. రీసర్వే ప్రక్రియలో స్టేజ్ వారీగా విలేజ్ బౌండరీ, ప్రభుత్వ అటవీ భూముల బౌండరీ, గ్రౌండ్ ట్రూథింగ్‌కి సంబంధించిన లక్ష్యాలను సాధించకపోతే చర్యలు తప్పవన్నారు. లక్ష్యాలను సాధించి నవంబర్ 20వ తేదీ నాటికి ఫైనల్ ఆర్‌ఓఆర్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలెక్టరేట్ పరిపాలనాధికారి షఫీమాలిక్ పాల్గొన్నారు.

14న జాబ్‌మేళా

నెల్లూరు(పొగతోట): జిల్లాలోని నిరుద్యోగ యువతకు పలు పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు కల్పించేలా ఈ నెల 14వ తేదీన డీకేడబ్ల్యూ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సి.విజయ్ వినీల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జాబ్‌మేళా జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో పూర్తిచేసిన యువత ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు www.apssdc.in వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 8790813132 ఫోన్‌నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

నేడు ఏఎస్‌పేట దర్గా గంధ మహోత్సవం

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలోని హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గా గంధ మహోత్సవం బుధవారం నిర్వహించనున్నారు. ఈ గంధ మహోత్సవం సందర్భంగా జిల్లాలోని భక్తులే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వేలాదిగా తరలివచ్చి దర్గాను దర్శించుకుంటారు. హజరత్ ఖాజానాయబ్ రసూల్, దొరసానమ్మల సమాధులను దర్శించుకుని మొక్కులను తీర్చుకుంటారు.

చుక్కల చిక్కులకు విముక్తి

గతంలో చుక్కల భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ రైతులు అధికారుల చుట్టూ తిరిగారు. సమస్యను గత ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమమే లక్ష్యంగా చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపింది. తద్వారా వేలాది మంది రైతులకు లబ్ధి చేకూరింది.

- ఏళ్ల తరబడి నిరీక్షణకు శాశ్వత పరిష్కారం
- జిల్లాలో 43 వేల ఎకరాలు
- జీఓ నంబర్ 163 ద్వారా 26 వేల మంది రైతులకు లబ్ధి
- సమస్యను పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వం



చుక్కల భూముల సమస్య పరిష్కరించి కావలిలో రైతుకు పట్టా అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(ఫైల్)

నెల్లూరు(పొగతోట): చుక్కల భూముల సమస్యతో నానా అవస్థలు పడుతున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రయోజనం చేకూరింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విడుదల చేసిన జీఓతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గతంలో చుక్కల భూములను విక్రయించుకోలేక, పంట రుణాలు పొందలేక రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత ప్రభుత్వాలు పరిష్కరించలేని సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని అమలు చేసింది. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా 43 వేల ఎకరాల చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం చూపుతూ ఈ ఏడాది జీఓ నంబర్ 163ని జారీ చేసి మే నెలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా రైతులకు పట్టాలు అందజేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓతో జిల్లాలో సుమారు 26 వేల మంది రైతులకు మేలు జరిగింది.

విక్రయించే పరిస్థితి లేక..

రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పోల్చితే జిల్లాలో చుక్కల భూముల సమస్యలు అధికంగా ఉన్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన అనంతరం జిల్లాలో చుక్కల భూములు 67 వేల ఎకరాలు ఉన్నట్లు జిల్లా యంత్రాంగం గుర్తించింది. ఈ 67 వేల ఎకరాల్లో సాగు భూములు, బీడు భూములు ఉన్నాయి. అనుభవదారులుగా రైతులు ఉన్నప్పటికీ వాటిని విక్రయించుకునే అవకాశం లేక సంవత్సరాల తరబడి ఇబ్బందులు పడుతూ తహసీల్దార్లు, ఆర్డీఓలు, జిల్లా అధికారుల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. పిల్లల చదువులు, వివాహాలు తదితర అవసరాలకు నగదు లేక ఉన్న భూములను విక్రయించుకునే పరిస్థితి లేక రైతులు ఏళ్ల తరబడి ఇబ్బందులు పడ్డారు. చుక్కల భూముల విషయం తెలియక ముందుగా అడ్వాన్స్ తీసుకుని మరలా నగదు తిరిగి చెల్లించలేక నానా అవస్థలు పడిన రైతులు కూడా ఉన్నారు. ఈ సమస్యకు పరిష్కారం లభించక తక్కువ ధరలకే భూములు విక్రయించుకున్న రైతులు సైతం ఉన్నారు. ఈ సమస్యను పరిష్కారించాలని కోరుతూ గతంలో ఆత్మకూరు నుంచి నెల్లూరు వరకు అన్నదాతలు పాదయాత్రలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ సమస్యను అప్పటి ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. రైతులు వారం వారం కలెక్టరేట్‌కు వచ్చి జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం ఉండేది కాదు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు సంబంధించిన భూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చుక్కల భూముల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. చుక్కల భూముల సమస్యను పరిష్కరించాలంటే సీసీఎల్‌ఏ ప్రత్యేక చొరవ చూపాల్సి ఉంది. వీఆర్వో, ఆర్‌ఐ, డీటీ, తహసీల్దార్, ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్, కలెక్టర్ వరకు ఫైలు వెళ్లాల్సి ఉంది. కలెక్టర్ పరిశీలించిన అనంతరం ఫైలు సీసీఎల్‌ఏకు పంపాల్సి ఉంది. సీసీఎల్‌ఏ పరిశీలించి ఓకే చేస్తేనే ఆన్‌లైన్‌లో చుక్కల భూములకు మోక్షం లభించేది. ఈ అంశాలన్నింటినీ పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ సమస్యను త్వరితగతిన పరిష్కారించాలనే ఉద్దేశంతో కలెక్టర్లకు ప్రత్యేక అధికారాలు ఇచ్చింది. ఈ నిర్ణయంతో రాష్ట్రస్థాయిలో పరిష్కారం కావాల్సిన చుక్కల భూముల సమస్య జిల్లాస్థాయిలోనే పరిష్కారానికి నోచుకుంది. జిల్లాలోని 67 వేల ఎకరాల్లో 43 వేల ఎకరాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. మిగిలిన 24 వేల ఎకరాల ప్రభుత్వ భూములు, అసైన్‌మెంట్, దేవాలయాల భూములతోపాటు తదితర భూములు ఉన్నాయి. ఎలాంటి సమస్యలు లేకుండా రైతుల వద్ద భూములకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంటే దరఖాస్తులు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. భూములకు సంబంధించిన పూర్తి వివరాలు, పత్రాలతో రైతులు దరఖాస్తులు చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించింది. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చుక్కలను తొలగించి ఆన్‌లైన్‌లో రైతుల పేర్లు నమోదు చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంది. తద్వారా 43 వేల ఎకరాల చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో రైతుల ఆనందానికి అవధులు లేవు.

ఒక్క జీఓతో రైతులకు లబ్ధి



చుక్కల భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం విడుదల చేసిన జీఓతో 26 వేల మంది రైతులకు లబ్ధి చేకూరింది. తద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. సమస్యలు ఉన్న భూములను పక్కన పెట్టాం. మిగిలిన చుక్కల భూముల పరిష్కారానికి చర్యలు తీసుకున్నాం. చుక్కల సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

– ఆర్.కూర్మనాథ్, జాయింట్ కలెక్టర్

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

మనుబోలు : ఏ కష్టమొచ్చిందో కానీ జీవితం మీద విరక్తి చెందిన ఓ వ్యక్తి రైలు కింద పడి తనువు చాలించాడు. ఈ ఘటన మండల పరిధిలోని కొండూరు సత్రం సమీపంలో రైల్వే ట్రాక్‌పై 147/6-4 కిలోమీటర్ వద్ద చెన్నై-విజయవాడ మార్గంలో మంగళవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు.. కొండూరుసత్రం సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ఓ వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన సిబ్బంది రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే ఎస్సై హరిచందన ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం నుజ్జునుజ్జయి గుర్తుపట్టలేని విధంగా ఉంది. మృతుడు బ్రౌన్, తెలుపు, నీలం రంగు గళ్ల షర్టు ధరించి ఉన్నాడు. మృతదేహం సమీపంలో రెనాల్ట్ కారు ఆపి ఉండడంతో కారులో వచ్చి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. కారు పృథ్వీ ఉదయ్‌సింగ్ పేరుతో రిజిస్టర్ అయి ఉన్నట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్ : www.shriramfinance.in

డిమాండ్ నోటీస్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (NCLT Bench-II, చెన్నై వారి ఉత్తర్వు తేది.09.11.2022 ప్రకారము పూర్వము శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో కలుపబడి తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడి) మరియు (మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఫైనాన్స్ లేఖ తేది.30.11.2022 ప్రకారం అనుమతి పొంది శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చబడినది). కంపెనీల చట్టం 2013 నందు రిజిష్టరు కాబడి మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేపట్టుటకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు రిజిస్ట్రేషన్ కాబడి ఉన్నది. కంపెనీ యొక్క రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఋణం పొందిన ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా, ఋణ సహాయం పొంది, ఆ తరువాత నెలసరి వాయిదాలను నిర్ణీత ఆఖరి తేది వరకు వడ్డీతో సహా మరియు అసలు తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారు. దాని పర్యావసానంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిచే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీచేసిన ఆదేశాలు / మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. కావున సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 అమలులో మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం 2002)లోని నియమం 3 అనుసరించి మరియు సెక్షన్ 13(2) ప్రకారం ఇవ్వబడిన అధికారాలను అమలుచేస్తూ క్రింద పేర్కొన్న సంబంధిత తేదీలలో ఋణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. అట్టి నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలోపు నోటీసులోని మొత్తాన్ని మరియు కాంట్రాక్టు రేటుపై తదుపరి వడ్డీతో పాటు యాదృచ్ఛిక ఖర్చులు ఛార్జీలు మొదలైనవి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

కాని వారికి జారీ చేసిన నోటీసులు లభ్యమైన వారి చివరి చిరునామాకు పంపించాము. అట్టి నోటీసు బట్వాడా కాలేదు, కనుక ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియచేయడమైనది.

నిర్ణీత సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేయడానికి ఋణగ్రహీత దృష్టికి తీసుకురావటమైనది.

1) పసుపులేటి రమేష్, తండ్రి. కృష్ణయ్య, చిన్న పడుగుపాడు (గ్రా), నేతాజీ నగర్, కోవూరు (మం), ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా-524137.
2) పసుపులేటి శ్రీవిద్య, భర్త. రమేష్, నేతాజీ నగర్, రామాలయం దగ్గర, పడుగుపాడు (గ్రా), కోవూరు (మం), ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా-524137.
3) కారప్ప బాలాజీ, తండ్రి. కన్నయ్య, డి.నెం.28-8-948, లక్ష్మీ పార్వతి నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, వెంకటేశ్వరపురం, నెల్లూరు జిల్లా-524005.

NPA తేది	11.05.2023
డిమాండ్ నోటీసు తేది	26.09.2023
బకాయి మొత్తం	రూ.74,66,912/-
లోను ఋణం మొత్తం	రూ.40,00,000/-

తేది.28.11.2022 నాటి దస్తావేజు నెం.17400/2022 ప్రకారం షెడ్యూలు ఆస్తి పసుపులేటి రమేష్, తండ్రి. కృష్ణయ్య గారికి చెందినది.

ఆస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ జిల్లా, నెల్లూరు సిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్, సర్వే నెం.604/1, వార్డు నెం.22, సి.ఎ.ఎమ్.హై స్కూల్ వీధి ఎదురుగా, గాయత్రసాయిపాలెం వద్ద గల విస్తీర్ణం 16 అంకణములు లేదా 128 చ॥గ॥లులోని అసెస్‌మెంట్ నెం.1031028944, డోర్ నెం.22/584 తో ఉన్న ఎసిసి ఇల్లు. హద్దులు : తూర్పు : షకీర గారి ఇల్లు మరియు స్థలం, పడమర : ఆశ గారి ఇల్లు మరియు స్థలం, ఉత్తరం : కొనుగోలుదారు, షేక్ షరీఫ్ యొక్క స్థలం కొంతవరకు మరియు లేన్ నుండి రహదారి చేరుకోవడం కొంతవరకు, దక్షిణం : మహబూబ్ భాషా గారి ఇల్లు మరియు స్థలం.

ఈ స్థలం నందు విస్తీర్ణం 16 అంకణములు లేదా 128 చ॥గ॥లులోని 10 అంకణములు లేదా 720 చ॥అ॥లులోని నిర్మించబడిన ఎసిసి షీట్ రూఫ్ ఇల్లు అన్ని ఫిక్చర్లు మరియు ఉపయోగాలతో స్థలం కలదు.

కావున పైన పేర్కొన్న పరిస్థితులను బట్టి పైన పేర్కొన్న ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు వారి హామీదారు (ఎక్కడ వర్తించునో అక్కడ) పైన పేర్కొన్న డిమాండ్ నోటీస్ మొత్తం అనగా అసలు మరియు భవిష్యత్తు వడ్డీ మరియు అందుకు వర్తించే ఛార్జీలతో సహా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలో చెల్లించవలెనని తెలియజేయడమైనది. ఇందుకు విఫలమైనచో 60 రోజుల తర్వాత ఋణగ్రహీతలు మరియు తనఖాదారులపై సెక్షన్ 13(4) సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు వర్తించే నియమాలననుసరించి తదుపరి చర్యలు తీసుకోబడును.

దయచేసి గమనించండి పైన పేర్కొన్న చట్టం సెక్షన్ 13(13) ద్వారా ఏ ఋణగ్రహీత కూడా పైన నోటీసుపలో సూచించిన సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు లిఖిత అనుమతి లేకుండా తన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయం ద్వారా గాని మరేదైనా విధంగా బదిలీగాని, లీజుగాని చేయకూడదు.

తేది : 10.10.2023 — సం/- అధీకృత అధికారి
స్థలం : నెల్లూరు — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్రాంచ్ : నెల్లూరు-1, డి.నెం.16-537, 2వ అంతస్తు, ఇందిరాభవన్ రోడ్డు, నెల్లూరు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్ : www.shriramfinance.in

డిమాండ్ నోటీస్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (NCLT Bench-II, చెన్నై వారి ఉత్తర్వు తేది.09.11.2022 ప్రకారము పూర్వము శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో కలుపబడి తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడి) మరియు (మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఫైనాన్స్ లేఖ తేది.30.11.2022 ప్రకారం అనుమతి పొంది శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చబడినది). కంపెనీల చట్టం 2013 నందు రిజిష్టరు కాబడి మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేపట్టుటకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు రిజిస్ట్రేషన్ కాబడి ఉన్నది. కంపెనీ యొక్క రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఋణం పొందిన ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా, ఋణ సహాయం పొంది, ఆ తరువాత నెలసరి వాయిదాలను నిర్ణీత ఆఖరి తేది వరకు వడ్డీతో సహా మరియు అసలు తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారు. దాని పర్యావసానంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిచే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీచేసిన ఆదేశాలు / మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. కావున సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 అమలులో మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం 2002)లోని నియమం 3 అనుసరించి మరియు సెక్షన్ 13(2) ప్రకారం ఇవ్వబడిన అధికారాలను అమలుచేస్తూ క్రింద పేర్కొన్న సంబంధిత తేదీలలో ఋణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. అట్టి నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలోపు నోటీసులోని మొత్తాన్ని మరియు కాంట్రాక్టు రేటుపై తదుపరి వడ్డీతో పాటు యాదృచ్ఛిక ఖర్చులు ఛార్జీలు మొదలైనవి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

కాని వారికి జారీ చేసిన నోటీసులు లభ్యమైన వారి చివరి చిరునామాకు పంపించాము. అట్టి నోటీసు బట్వాడా కాలేదు, కనుక ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియచేయడమైనది.

నిర్ణీత సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేయడానికి ఋణగ్రహీత దృష్టికి తీసుకురావటమైనది.

1) షేక్ కల్యాని భాషా, తండ్రి. జీలాని భాషా (లేటు), డి.నెం.1-116, ముస్లిం కాలనీ, జెడ్ పి హై స్కూల్ దగ్గర, కొడవలూరు (మం), నెల్లూరు జిల్లా-524316.
2) షేక్ తక్సీం బేగం, C/o షేక్ కల్యాని భాషా, డి.నెం.3-62, నేతాజీ నగర్, స్టేట్ బ్యాంక్ కాలనీ, చిన్న పడుగుపాడు (మం), నెల్లూరు జిల్లా-524137.
3) షేక్ గౌస్ భాషా, తండ్రి. ఎస్కె. జీలాని భాషా, డి.నెం.7-1-714, గుడుతోట, రంగనాయకులపేట, నెల్లూరు జిల్లా-524001.

NPA తేది	10.04.2023
డిమాండ్ నోటీసు తేది	26.09.2023
బకాయి మొత్తం	రూ.41,63,365/-
లోను ఋణం మొత్తం	రూ.25,00,000/-

తేది.27.04.2022 నాటి దస్తావేజు నెం.5743/2022 ప్రకారం షెడ్యూలు ఆస్తి షేక్ కల్యాని భాషా, తండ్రి. జీలాని భాషా (లేటు) గారికి చెందినది.

ఆస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-జిల్లా, నెల్లూరు సిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్, పత్తేఖాన్‌పేట, ట్రంక్ రోడ్డు మెయిన్ రోడ్డు, నెల్లూరు బిట్-1 ఏరియా, సర్వే నెం.497/1, వార్డు నెం.24-2, శాంతినగర్‌లోని అసెస్‌మెంట్ నెం.1031032020, డోర్ నెం.24-2-251 తో ఉన్న ఇల్లు. హద్దులు : తూర్పు : అప్పలస్వామి గారి ఇల్లు, పడమర : కొల్లేటి లక్ష్మయ్య గారి ఇల్లు, ఉత్తరం : ఇరిగేషన్ కెనాల్, దక్షిణం : ట్రంక్ రోడ్డు.

ఇందులో విస్తీర్ణం 11 అంకణములు మరియు ఖచ్చితమైన కొలత కొలిచిన తరువాత విస్తీర్ణం 6.61 అంకణములు లేదా 52.88 చ॥గ॥లులోని స్థలం మరియు ఇందులో నిర్మించబడిన 288 చ॥అ॥లులోని ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్లు మరియు ఉపయోగాలతో ఉన్న స్థలం హక్కు దారి మరియు అన్ని ఈజిమెంటరీ హక్కులతో కలదు.

కావున పైన పేర్కొన్న పరిస్థితులను బట్టి పైన పేర్కొన్న ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు వారి హామీదారు (ఎక్కడ వర్తించునో అక్కడ) పైన పేర్కొన్న డిమాండ్ నోటీస్ మొత్తం అనగా అసలు మరియు భవిష్యత్తు వడ్డీ మరియు అందుకు వర్తించే ఛార్జీలతో సహా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలో చెల్లించవలెనని తెలియజేయడమైనది. ఇందుకు విఫలమైనచో 60 రోజుల తర్వాత ఋణగ్రహీతలు మరియు తనఖాదారులపై సెక్షన్ 13(4) సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు వర్తించే నియమాలననుసరించి తదుపరి చర్యలు తీసుకోబడును.

దయచేసి గమనించండి పైన పేర్కొన్న చట్టం సెక్షన్ 13(13) ద్వారా ఏ ఋణగ్రహీత కూడా పైన నోటీసుపలో సూచించిన సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు లిఖిత అనుమతి లేకుండా తన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయం ద్వారా గాని మరేదైనా విధంగా బదిలీగాని, లీజుగాని చేయకూడదు.

తేది : 10.10.2023 — సం/- అధీకృత అధికారి
స్థలం : గూడూరు — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్రాంచ్ : గూడూరు, డి.నెం.14/16, 1వ అంతస్తు, జిఎస్ రోడ్డు, గూడూరు (మం), నెల్లూరు (జిల్లా)

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్ : www.shriramfinance.in

డిమాండ్ నోటీస్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (NCLT Bench-II, చెన్నై వారి ఉత్తర్వు తేది.09.11.2022 ప్రకారము పూర్వము శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో కలుపబడి తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడి) మరియు (మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఫైనాన్స్ లేఖ తేది.30.11.2022 ప్రకారం అనుమతి పొంది శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చబడినది). కంపెనీల చట్టం 2013 నందు రిజిష్టరు కాబడి మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేపట్టుటకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు రిజిస్ట్రేషన్ కాబడి ఉన్నది. కంపెనీ యొక్క రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఋణం పొందిన ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా, ఋణ సహాయం పొంది, ఆ తరువాత నెలసరి వాయిదాలను నిర్ణీత ఆఖరి తేది వరకు వడ్డీతో సహా మరియు అసలు తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారు. దాని పర్యావసానంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిచే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీచేసిన ఆదేశాలు / మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. కావున సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 అమలులో మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం 2002)లోని నియమం 3 అనుసరించి మరియు సెక్షన్ 13(2) ప్రకారం ఇవ్వబడిన అధికారాలను అమలుచేస్తూ క్రింద పేర్కొన్న సంబంధిత తేదీలలో ఋణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. అట్టి నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలోపు నోటీసులోని మొత్తాన్ని మరియు కాంట్రాక్టు రేటుపై తదుపరి వడ్డీతో పాటు యాదృచ్ఛిక ఖర్చులు ఛార్జీలు మొదలైనవి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

కాని వారికి జారీ చేసిన నోటీసులు లభ్యమైన వారి చివరి చిరునామాకు పంపించాము. అట్టి నోటీసు బట్వాడా కాలేదు, కనుక ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియచేయడమైనది.

నిర్ణీత సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేయడానికి ఋణగ్రహీత దృష్టికి తీసుకురావటమైనది.

1) గోదావరి శ్రీనివాసులు, C/o శ్రీనివాసులు, డి.నెం.28-3-1085, జాకీర్ హుస్సేన్ నగర్, నవాబ్‌పేట, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా-524002.
2) గోదావరి మల్లిక, భర్త. గోదావరి శ్రీనివాసులు, డి.నెం.28-3-1085, జాకీర్ హుస్సేన్ నగర్, నవాబ్‌పేట, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా-524002.
3) గోదావరి హేమంత్ కుమార్, తండ్రి. శ్రీనివాసులు, డి.నెం.28-3-1085, జాకీర్ హుస్సేన్ నగర్, నవాబ్‌పేట, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా-524002.
4) దువ్వూరు రవి కుమార్, C/o కృష్ణయ్య, ఎస్ టి కాలనీ, గుమ్మలదిబ్బ (గ్రా), కోవూరు (మం), ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా-524137.

NPA తేది	10.04.2023
డిమాండ్ నోటీసు తేది	26.09.2023
బకాయి మొత్తం	రూ.34,17,249/-
లోను ఋణం మొత్తం	రూ.25,00,000/-

తేది.14.07.2021 నాటి దస్తావేజు నెం.4600/2021 ప్రకారం షెడ్యూలు ఆస్తి గోదావరి మల్లిక, భర్త. గోదావరి శ్రీనివాసులు మరియు గోదావరి హేమంత్ కుమార్, తండ్రి.శ్రీనివాసులు గార్లకు చెందినది.

ఆస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్ జిల్లా, నెల్లూరు సిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్, జాకీర్ హుస్సేన్ నగర్, మున్సిపల్ వార్డు నెం.28/1, పాత డి.నెం.632, కొత్త డి.నెం.28-3-1085, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.1081083838 తో ఉన్న భవనం. హద్దులు : తూర్పు : ఈ ఇంటి యొక్క ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న షేక్ మహబూబ్ బాషా గారి ఇల్లు, పడమర : రోడ్డు, ఉత్తరం : రమణమ్మ ఇంటికి ఆనుకొని ఉన్న ఈ ఇంటి వరకు సిటి కోసం 1½ అ॥లు విడిచి ఉన్న స్థలం, దక్షిణం : ఈ ఇంటి యొక్క ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న పాల కమలాకర్ గారి ఇల్లు.

ఈ హద్దుల యందు విస్తీర్ణం 14.61 అంకణములు లేదా 116.88 చ॥గ॥లులోని స్థలం మరియు ఇందులో నిర్మించబడిన ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్లు మరియు ఉపయోగాలతో ఉన్న స్థలం.

కావున పైన పేర్కొన్న పరిస్థితులను బట్టి పైన పేర్కొన్న ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు వారి హామీదారు (ఎక్కడ వర్తించునో అక్కడ) పైన పేర్కొన్న డిమాండ్ నోటీస్ మొత్తం అనగా అసలు మరియు భవిష్యత్తు వడ్డీ మరియు అందుకు వర్తించే ఛార్జీలతో సహా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలో చెల్లించవలెనని తెలియజేయడమైనది. ఇందుకు విఫలమైనచో 60 రోజుల తర్వాత ఋణగ్రహీతలు మరియు తనఖాదారులపై సెక్షన్ 13(4) సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు వర్తించే నియమాలననుసరించి తదుపరి చర్యలు తీసుకోబడును.

దయచేసి గమనించండి పైన పేర్కొన్న చట్టం సెక్షన్ 13(13) ద్వారా ఏ ఋణగ్రహీత కూడా పైన నోటీసుపలో సూచించిన సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు లిఖిత అనుమతి లేకుండా తన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయం ద్వారా గాని మరేదైనా విధంగా బదిలీగాని, లీజుగాని చేయకూడదు.

తేది : 10.10.2023 — సం/- అధీకృత అధికారి
స్థలం : నెల్లూరు — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్రాంచ్ : నెల్లూరు-1, డి.నెం.16-537, 2వ అంతస్తు, ఇందిరాభవన్ రోడ్డు, నెల్లూరు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్ : www.shriramfinance.in

డిమాండ్ నోటీస్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (NCLT Bench-II, చెన్నై వారి ఉత్తర్వు తేది.09.11.2022 ప్రకారము పూర్వము శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో కలుపబడి తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడి) మరియు (మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఫైనాన్స్ లేఖ తేది.30.11.2022 ప్రకారం అనుమతి పొంది శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చబడినది). కంపెనీల చట్టం 2013 నందు రిజిష్టరు కాబడి మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేపట్టుటకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు రిజిస్ట్రేషన్ కాబడి ఉన్నది. కంపెనీ యొక్క రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఋణం పొందిన ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా, ఋణ సహాయం పొంది, ఆ తరువాత నెలసరి వాయిదాలను నిర్ణీత ఆఖరి తేది వరకు వడ్డీతో సహా మరియు అసలు తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారు. దాని పర్యావసానంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిచే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీచేసిన ఆదేశాలు / మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. కావున సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 అమలులో మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం 2002)లోని నియమం 3 అనుసరించి మరియు సెక్షన్ 13(2) ప్రకారం ఇవ్వబడిన అధికారాలను అమలుచేస్తూ క్రింద పేర్కొన్న సంబంధిత తేదీలలో ఋణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. అట్టి నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలోపు నోటీసులోని మొత్తాన్ని మరియు కాంట్రాక్టు రేటుపై తదుపరి వడ్డీతో పాటు యాదృచ్ఛిక ఖర్చులు ఛార్జీలు మొదలైనవి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

కాని వారికి జారీ చేసిన నోటీసులు లభ్యమైన వారి చివరి చిరునామాకు పంపించాము. అట్టి నోటీసు బట్వాడా కాలేదు, కనుక ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియచేయడమైనది.

నిర్ణీత సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేయడానికి ఋణగ్రహీత దృష్టికి తీసుకురావటమైనది.

1) నెలవాయి సుబ్బారెడ్డి, తండ్రి. నెలవాయి రమణ రెడ్డి, ఇనమదుగు (గ్రా) & (పో), కోవూరు (మం), నెల్లూరు జిల్లా-524137.
2) నెలవాయి వాణి, భర్త. నెలవాయి సుబ్బారెడ్డి, ఇనమదుగు (గ్రా) & (పో), కోవూరు (మం), నెల్లూరు జిల్లా-524137.
3) నెలవాయి సుధాకర్ రెడ్డి, తండ్రి. నెలవాయి రమణ రెడ్డి, ఈదూరు-1 (గ్రా) & (పోస్ట్), టి.పి. గూడూరు (మం), నెల్లూరు జిల్లా-524311.

NPA తేది	11.05.2023
డిమాండ్ నోటీసు తేది	26.09.2023
బకాయి మొత్తం	రూ.41,04,546/-
లోను ఋణం మొత్తం	రూ.25,00,000/-

తేది.09.05.2022 నాటి దస్తావేజు నెం.1598/2022 ప్రకారం షెడ్యూలు ఆస్తి నెలవాయి వాణి, భర్త. నెలవాయి సుబ్బారెడ్డి గారికి చెందినది.

ఆస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా, కోవూరు సబ్ జిల్లా, కోవూరు మండలం, ఇనమదుగు గ్రామ పంచాయితీ, ఇనమదుగు గ్రామ ఖాతాలు, వార్డు నెం.5, చెన్నా రెడ్డి వీధి, సర్వే నెం.381/2 లోని స్థలం విస్తీర్ణం 57 అంకణములులోని 24 అంకణములు లేదా 160.536 చ॥మీ॥లు, 456 చ॥గ॥లు డి.నెం.5-30, 1728 చ॥అ॥లులోని ఆర్‌సిసి భవనం అన్ని తలుపులు, డోర్ ఫ్రేమ్స్, కిటికీలు, అలమరాలు, రూఫ్‌టాప్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, వైరింగ్, మీటర్స్ మొ॥వి., అన్ని ఈజిమెంటరీ హక్కులతో కలదు. హద్దులు : తూర్పు : ఈ ఇల్లు దక్షిణం నుండి ఉత్తరం వరకు 6 అ॥ల వెడల్పు గల ఉమ్మడి దారి మరియు టివి యానాదమ్మ యొక్క ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న గున్నం పద్మావతి వైపు వెళ్ళు మెయిన్ రోడ్డు, పడమర : నల్లపరెడ్డి మనోహర్ రెడ్డి సిద్ధారెడ్డి విజయగోపాల్ రెడ్డి గారి ఇల్లు మరియు 12 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, ఉత్తరం : వాటర్ ప్లాంట్, పలిచెర్ల సుభద్రమ్మ గారి ఇల్లు, పంచాయితీ ఆఫీస్ మరియు ఉమ్మడి దారి నుండి దక్షిణం - ఉత్తరం వైపు వెళ్ళు మెయిన్ రోడ్డు, దక్షిణం : కోడూరు శివ కుమార్ రెడ్డి గారి ఖాళీ స్థలం మరియు గున్నం పద్మావతమ్మ గారి ఇల్లు.

కావున పైన పేర్కొన్న పరిస్థితులను బట్టి పైన పేర్కొన్న ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు వారి హామీదారు (ఎక్కడ వర్తించునో అక్కడ) పైన పేర్కొన్న డిమాండ్ నోటీస్ మొత్తం అనగా అసలు మరియు భవిష్యత్తు వడ్డీ మరియు అందుకు వర్తించే ఛార్జీలతో సహా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలో చెల్లించవలెనని తెలియజేయడమైనది. ఇందుకు విఫలమైనచో 60 రోజుల తర్వాత ఋణగ్రహీతలు మరియు తనఖాదారులపై సెక్షన్ 13(4) సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు వర్తించే నియమాలననుసరించి తదుపరి చర్యలు తీసుకోబడును.

దయచేసి గమనించండి పైన పేర్కొన్న చట్టం సెక్షన్ 13(13) ద్వారా ఏ ఋణగ్రహీత కూడా పైన నోటీసుపలో సూచించిన సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు లిఖిత అనుమతి లేకుండా తన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయం ద్వారా గాని మరేదైనా విధంగా బదిలీగాని, లీజుగాని చేయకూడదు.

తేది : 10.10.2023 — సం/- అధీకృత అధికారి
స్థలం : సూళ్ళూరుపేట — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్రాంచ్ : సూళ్ళూరుపేట, డి.నెం.9/113వ పార్క్ స్ట్రీట్ మేడ పైన, సూళ్ళూరుపేట (మం), నెల్లూరు (జిల్లా)

జిల్లా సమగ్రాభివృద్ధికి సమష్టిగా పనిచేయండి

• జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ


మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

నెల్లూరు (పొగతోట) : జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులందరూ సమష్టిగా పనిచేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ సూచించారు. నెల్లూరు జెడ్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్థాయీ సంఘ సమావేశాల్లో చైర్‌పర్సన్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలన్నారు. రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు గోదాముల సామర్థ్యాన్ని పెంపొందించాలన్నారు. టెండర్ల ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి పనులను ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 659 సచివాలయ భవనాలను రూ.250.76 కోట్లతో మంజూరు చేశామని, వాటిలో 322 భవనాలు పూర్తయ్యాయని తెలిపారు. 132 గ్రామ ఆరోగ్య కేంద్రాలు, 221 రైతు భరోసా కేంద్రాలకు సంబంధించి భవన నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. మిగిలిన నిర్మాణాలను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో 242 పనులను మంజూరు చేశామని, వాటిలో 120 పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లను పూర్తిస్థాయిలో వారు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. విద్యాశాఖకు సంబంధించి పోస్టులను పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వైద్యాధికారులు సెలవుపై వెళ్లిన సందర్భంలో ఇతరులను నియమించాలని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హౌసింగ్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, డ్వామా, డీఆర్‌డీఏ, వ్యవసాయం, విద్య, వైద్యం ఐటీడీఏ, వివిధ సంక్షేమ శాఖలు, తదితర శాఖలపై సమీక్షించారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ చిరంజీవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కామాక్షితాయి సేవలో న్యాయమూర్తి



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : కోవూరు అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఒ.కాత్యాయని మంగళవారం జొన్నవాడలోని కామాక్షితాయి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు దంపతులు, ఈఓ గిరికృష్ణ మేజిస్ట్రేట్ కుటుంబసభ్యులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

కోవూరు : వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ అన్నారు. కోవూరు విద్యుత్ శాఖ కార్యాలయంలో మంగళవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. దీనికి తగ్గట్లు వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. విద్యుత్‌ను పొదుపుగా వాడాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ చౌర్యం నేరమన్నారు. అనంతరం సబ్ డివిజన్ వారీగా కొన్ని విషయాలను చర్చించారు. ఈ సమావేశంలో ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి, కోవూరు, రాజుపాళెం, బుచ్చిరెడ్డిపాళెం డీఈలతో పాటు ఆయా సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు పాల్గొన్నారు.

నేర నియంత్రణకు పటిష్ట చర్యలు



మాట్లాడుతున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

నెల్లూరు(క్రైమ్) : నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాలులో పోలీసు అధికారులతో మంగళవారం ఆయన నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్కిల్స్ వారీగా కేసుల రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యక్రమాల కట్టడిలో భాగంగా విజిబుల్ పోలీసింగ్, రాత్రి గస్తీని బలోపేతం చేయాలన్నారు. జిల్లాలోని అన్నిప్రధాన కూడళ్లు, గ్రామాల్లోకి ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో తప్పక సీసీకెమెరాలు ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు విస్తృతం చేయాలన్నారు. మిస్సింగ్ కేసుల్లో సాంకేతికత ఆధారంగా తప్పిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబసభ్యులకు అప్పగించాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎస్పీలు డి.హిమవతి, ప్రసాద్, శ్రీనివాసరావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.





16 వరకు న్యాయవాదుల విధుల బహిష్కరణ

నెల్లూరు (లీగల్) : బార్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఉత్తర్వులకు వ్యతిరేకంగా నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఈనెల 16వ తేదీ వరకు విధులను బహిష్కరించాలని నిర్ణయించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుందరయ్య యాదవ్ తెలిపారు. కోర్టులో పిటిషన్, అప్లికేషన్‌కు రూ.1 స్టాంపుతో పాటు మరో రూ.20 స్టాంపు వేయాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా ఈనెల 6వ తేదీ నుంచి న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం అత్యవసర కమిటీ సమావేశం నిర్వహించి 16 వరకు విధులు బహిష్కరించాలని ఏకగ్రీవంగా తీర్మానించామని తెలియజేశారు.

మందుబాబులకు భారీ అపరాధ రుసుం

నెల్లూరు(క్రైమ్) : డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో పట్టుబడిన వారికి మంగళవారం న్యాయమూర్తి భారీగా అపరాధ రుసుం విధించారు. వివరాల్లోకి వెళ్లితే.. నెల్లూరు నార్త్ ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఆత్మకూరు బస్టాండ్, బోసుబొమ్మ, నర్తకీ సెంటర్ తదితర ప్రాంతాల్లో స్థానిక ఇన్‌స్పెక్టర్ పి.శివాజీ తన సిబ్బందితో కలిసి ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో పట్టుబడిన 34 మందిని మంగళవారం రెండో అదనపు మొదటి తరగతి మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి ఎల్.శారదారెడ్డి మందుబాబులు రూ.10 వేల చొప్పున అపరాధ రుసుం విధించారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	రూ.117
లేయర్ (లైవ్)	రూ.118
బ్రాయిలర్ చికెన్	రూ.206
స్కిన్‌లెస్ చికెన్	రూ.230
లేయర్ చికెన్	రూ.200

సాక్షి క్లాసిఫైడ్స్

లింక్ డాక్యుమెంటు పోయినది — [illegible] D.No.23-3-189, అరవిందనగర్, RTC దగ్గర, దర్గామిట్ట, నెల్లూరు. SPSR నెల్లూరు జిల్లా అను నా ఒరిజినల్ రిజిస్టర్ లింక్ డాక్యుమెంట్ నెం.2177/1971 తేది: 22.9.1971 అను డాక్యుమెంట్ నెల్లూరు - ఆత్మకూరు బస్సులో ప్రయాణించేటప్పుడు పోయినది. ఎవరికైనా దొరికినచో తెలుపగలరు. 94927 37717

EDUCATION

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry. 9381287629 [T-4656]

REAL ESTATE
■ బాలాజీ రియల్ ఎస్టేట్స్ : ఇళ్ళు, పొలాలు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు కొనదలచిన, అమ్మదలచినవారు సంప్ర:S.V.సుబ్బారెడ్డి, CPMసెంటర్, బాలాజీనగర్, నెల్లూరు. సెల్: 94410 37366. [NA-11537]
■ శ్రీ శ్రీనివాస రియల్ ఎస్టేట్స్ : మా వద్ద స్థలం, పొలం, అపార్ట్‌మెంట్స్, ఇల్లు అమ్మాలన్న, కొనాలన్న సంప్రదించండి. మరియు నెల్లూరు చుట్టు ప్రక్కల నుడా అప్రూవల్ లేఅవుట్లలో ప్లాట్స్ కలవు. సెల్ : 91823 08648, 90004 35147. [NA-5247]

HOUSE FOR SALE
■ కొత్తగా కట్టబడిన ఇండిపెండెంట్ హౌస్ ఇన్ గేటెడ్‌కమ్యూనిటీ, నియర్ KGKకళ్యాణమండపం, కాకుపల్లి. 27.5 అం॥లో 22 అం॥ల కట్టబడి గల ఇల్లు అమ్మబడును. 9100485916, 7401459200. [NA-10947]

PLOT FOR SALE
■ నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్టుకు సమీపంలో NH కు ఆనుకొని ఉన్న కమర్షియల్ భూములు, ప్లాటులు మామిడితోటలు అమ్మకం, కొనుగోలుకు సం॥ ✆ 79817 44848. [O-759031]

TO-LET
■ నెల్లూరు రమేష్ రెడ్డి నగర్‌లో 4 అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ (10,500SFT) హాస్పిటల్స్‌కు, PG హాస్టల్స్‌కు బాడుగకు ఇవ్వబడును. సంప్రదించండి: 83095 94994, 94933 83823. [N-1231707]

SERVICES

ASTROLOGY
■ శ్రీపెద్దమ్మతల్లి జ్యోతిష్యాలయం:గురూజీ దురారాజు. ప్రేమ, పెళ్ళి, వ్యాపారం, కుటుంబం, జాబ్ ఎటువంటి సమస్యలున్న 9రోజులలో పరిష్కరించబడును. కోవూరు.నెల్లూరు జిల్లా. 95055 58578. [NA-22780]

BUSINESS OFFER
■ నెల్లూరు సిటీలో రన్నింగ్‌లో ఉన్న సూపర్ మార్కెట్ అమ్మబడును లేదా పెట్టుబడి పెట్టగల వారికి పార్టనర్‌షిప్ ఇవ్వబడును. ఆసక్తి గల వారు సంప్రదించండి సెల్ : 70326 10569. [NA-5930]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. Ph: 9310515624, 8800496710 [HA-41395]

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ (100% జెన్యూన్) సంప్ర : ✆ 945 945 3338 [B-577]

TOURS & TRAVELS
■ కొడైకెనాల్, మూనార్, అలెప్పి, త్రివేండ్రమ్, బాహుబలి, వాటర్ ఫాల్స్, పొల్లాచి. తేది:13.10.2023, 7రోజులు. టికెట్ : 11,500 (AC Bus) K.వాసు, నెల్లూరు. సెల్ : 94913 40504. [NA-22746]

WANTED
■ Wanted Faculty for Spoken English. Salary : 10K to 20K. (Work in Nellore). Contact 75694 78732. [NA-5941]
■ Wanted System Male or Female Operators. Qlf: Degree Freshers. Time : 9.30AM to 6.30PM. Location : Nellore Town Only. Contact 72888 03402, 90307 43622. [NA-5936]
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 72077 76136. [M-1221760]
■ కూల్ డ్రింక్స్ ఏజన్సీ నందు పర్మినెంట్‌గా పని చేయుటకు ఆటో డ్రైవర్స్, సేల్స్‌మెన్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 95333 02084, 62811 54902. [N-1231829]
■ ఆన్‌లైన్ & జిరాక్స్ సెంటర్ నందు పని చేయుటకు పు/స్త్రీ కావలెను. Qlf: కంప్యూటర్ నాలెడ్జ్. జీతం: 10000-13000. VRCసెంటర్, నెల్లూరు. సంప్రదించండి:7799514388. [N-1231826]
■ నెల్లూరుటౌన్‌లో ప్రముఖరైస్‌మిల్ ఇండస్ట్రీనందు పని చేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన అకౌంటెంట్స్ కావలెను.Age:30 to 45.Married అయిన వారు మాత్రమే కావలెను. సంప్ర:92464 32356. [NA-22779]
■ ప్రముఖ కంపెనీ నందు పని చేయుటకు డ్రైవర్లు కావలెను. సంప్ర : ప్లాట్ నెం: 40, ఉడ్ కాంప్లెక్స్, అయ్యప్పగుడి, ఫ్లై ఓవర్ దగ్గర, నెల్లూరు. సెల్ : 99636 62656, 83095 56900. [NA-5927]
■ విజయ కేర్ హాస్పిటల్, నెల్లూరులో పని చేయుటకు అనుభవం కలిగిన నర్సులు (ANM, GNM, B.Sc Nursing) రిసెప్షనిస్ట్ (లేడీస్/జంట్స్) Qlf: డిగ్రీ.సెక్యూరిటి కావలెను. సంప్ర: 99485 45299. [NA-11549]
■ జాకి (JOCKEY) వేదాయపాళెం షోరూం నందు పనిచేయుటకు సేల్స్‌మెన్, సేల్స్ ఉమెన్ మరియు మేనేజర్ కావలెను. వివరములకు సంప్రదించండి: 87906 06068, 78425 46311. [NA-5942]

■ Software జాబ్స్, కంప్యూటర్ ఆపరేటర్, రిసెప్షనిస్ట్,డ్రైవర్స్,సేల్స్‌బాయ్స్,అకౌంట్స్,బిల్లింగ్, టెలికాలర్స్,సెక్యూరిటి గార్డ్స్, హెల్పర్స్,ANM, GNM, కేర్‌టేకర్స్,Cont:Vasusజాబ్స్,NLR.9000601173. [NA-5939]
■ ఉద్యోగ అవకాశం: B.Sc కెమిస్ట్రీ చదివి, ఒరిజినల్ సర్టిఫికెట్స్ కలిగిన 40సంవత్సరముల లోపు యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం కలదు. సంప్రదించగలరు. 9440494026 [G-7759]
■ నెల్లూరు టౌన్ లో ఇంట్లోనే ఉండి, వంట పనిలో సహాయపడుతూ, ఇంటి పనులు చేయుటకు ''ఆడమనిషి'' కావలెను. సంప్ర: ఫోన్ : 7671000100, 7672000200. [HA-702]
■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 13,000/- - 35000/- ఫ్రీ రూమ్ + భోజనం. HYD Ph: 8919613984 [HA-707]
■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీ: 16k. Ph: 9640648899/ 9640528899 [HA-711]
■ ప్రముఖ పాలిటెక్నిక్ కాలేజి నందు ECE - Electronic &Communications Dept. నందు Teaching Faculty, Hostel Warden, Watch man కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 99123 42089, 85006 63444. [N-755402]
■ ప్రముఖ Real Estate సంస్థకి Bike కలిగిన స్త్రీ / పురుష Marketing Executives 5 మంది కావలెను. జీతం: 12,000 + TA + Inective. ప్రతి Plot Sale మీద రూ.10,000 వస్తుంది. Telecallers స్త్రీలు కావలెను. జీతం: 10,000 + TA. సెల్: 78010 34111. [NA-22768]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.